# కొసమెరుపు

**ప్రతాపరవిశంకర్**

"**మీ** పేరు తెలుసుకోవచ్చా?" అడిగాడు రాంబాబు. "తప్పకుండా తెలుసుకోవచ్చు. సూర్యకుమారి" నవ్వుతూ చెప్పిందాఅమ్మాయి.

"మీకు ఇదిమొదటి ఇంటర్వ్యూనా ?" అడిగాడు.

"కాదు. పదహారో ఇంటర్వ్యూ ఐవుండవచ్చు.... మరి మీకు ?" తిరిగి ప్రశ్నించింది సూర్యకుమారి.

"మీకంటే ఓ నాలుగు ఎక్కువే"

"ఇంతకీ మీపేరు చెప్పనేలేదు" సూర్య కుమారి అడిగింది.

"రాంబాబు" కొంచెం సిగ్గుపడుతూ చెప్పాడు.

తర్వాత ఇద్దరూ ఉద్యోగ విషయాల గురించి మాట్లాడుకోవడం మొదలు పెట్టారు

సూర్యకుమారి – రాంబాబు ఓగంటన్నర క్రితం రైల్లో కలుసుకున్నారు. ఏదో స్టేషన్‌లో రాంబాబు కంపార్టుమెంటులో ఎక్కింది సూర్యకుమారి ఆమె చేతిలో ఫైలు, ఆమె వాలకం చూసి ఆ అమ్మాయి కూడా తనలాగే ఇంటర్వ్యూకి బయ ల్దేరిందేమో అనుకున్నాడు రాంబాబు. పలకరించాలనిపించింది.

కాని వెంటనే పలకరించలేక పోయేడు.

రాంబాబు కో ఎడ్యుకేషన్ వున్న కాలేజీలో చదివినా ఆడపిల్లలతో పరిచ యాలుగానీ, స్నేహాలుగానీ చేసి ఎరుగడు. అమ్మాయిలతో మాట్లాడాలంటే రాంబాబుకు సిగ్గు ముంచుకు వస్తుంది. మనసులో మాట్లాడాలనే వున్నా ఏదో భయం వల్ల ఎప్పుడూ ధైర్యం చెయ్యలేక పోయేడు.

చదువు పూర్తయి ఉద్యోగం కోసం ఈ ఇంటర్వ్యూలకు తిరగడం మొదలు పెట్టిన తర్వాత అతనిలో భయం కొంచెం పోయి దాని స్థానంలో ధైర్యం వచ్చింది. అందుకే ఇంటర్వ్యూకు వచ్చిన ఆఫీసు దగ్గర సూర్యకుమారిని తనే ముందుగా పలకరించగలిగాడు.

"మీకు ఈ ఆఫీసులోఉద్యోగంవస్తుందని నమ్మకం వుందా?" అడిగింది సూర్య కుమారి.

"నమ్మకం అని అడగకండి... ఆశ అని అడగండి నిజానికి నాకు ఎలాంటి ఆశా లేదు. చదువు ఐపోయిన మొదట్లో ఇంటర్వ్యూకు పిలుపు వచ్చినపుడు నా టాలెంట్‌తో ఉద్యోగం తెచ్చుకోగలనన్న నమ్మకం, ఆశ వుండేవి. కాని- అవి నాలో ఇప్పుడు లేవు. ఈ ఇంటర్వ్యూల వ్యవహారం తెలిసిపోయింది. ఇంకా ఎందుకు ఈ ఇంటర్వ్యూలకు వస్తున్నానంటే నా అదృష్టంమీద ఏ మూలనో మిగిలివున్న ఆశ. మరి మీ విషయం ఏమిటి?' అడిగాడు రాంబాబు.



"నాది కూడా మీ కేసే పోస్టులకు ఎడ్వర్‌టైజ్ చేసినప్పుడు వుండలేక దరఖాస్తు పెట్టటం, ఇంటర్వ్యూకిపిలిస్తే రావడం... అంతే. ఏమోలెండి... ఎవరి అదృష్టం ఎలా వుందో?" అన్నది సూర్య కుమారి.

ఓ ఐదు నిమిషాలు వారిద్దరూ ఇంటర్వ్యూకు వచ్చిన మిగిలిన అభ్యర్థులను చూస్తూ కూర్చున్నారు.

తర్వాత సూర్యకుమారి పేరు పిల్చాడు ఆఫీసు ప్యూను.

"పిలుపు వచ్చింది... వెళ్తొస్తాను" అని లోపలికి వెళ్ళింది సూర్యకుమారి.

ఇంటర్వ్యూలో తనని ఎలాంటి ప్రశ్నలు అడుగుతారో వూహించుకుంటూ కూర్చున్నాడు రాంబాబు.

కొన్నినిమిషాలు గడిచాయి

"ఐపోయింది బాబూ ఇంటర్వ్యూ" సూర్యకుమారి మాటలతో ఆలోచనలనించి బయటపడ్డాడు.

"బాగ ఆన్సర్ చేశారా?" ఆత్రంగా అడిగాడు రాంబాబు.

"ఫర్వాలేదు" అన్నది సూర్యకుమారి.

"ఏం ప్రశ్నలడిగారు?"

"మామూలే... మన చదువుకు, ఉద్యో గానికీ సంబంధించిన ప్రశ్నలు... పేరు, వూరు ఇలాంటివే"

"ఇంకేమీ అడగలేదా?"

"అడగలేదు... దీన్ని బట్టి మనం అర్థం చేసుకోవచ్చు... రిజర్వుడు కాండి-డేట్స్ వున్నారని."

రాంబాబు మాట్లాడలేదు.

మరో పదినిమిషాల తర్వాత రాంబాబును లోపలకు పిల్చాడు ప్యూను.

గబగబా లోపలకు వెళ్ళాడతను.

ఇంటర్వ్యూ చెయ్యటానికి కూర్చున్న మనుషులందరూ రాంబాబు కళ్ళకు ప్రసన్న వదనాలతో కనిపించారు.

ఇంటర్వ్యూ మొదలయ్యింది.

సూర్యకుమారిని అడిగిన ప్రశ్నలనే రాంబాబును కూడా అడగటం మొదలు పెట్టారు.

రాంబాబుకు విసుగనిపించింది. ఇంతలో వాళ్ళే "యూ కెన్ గో" అన్నారు.

## కొసమెరుపు

బయట పడ్డాడు రాంబాబు.

"ఏంక్వొశ్చన్స్ వేశారు ?" అడిగింది సూర్యకుమారి కూర్చున్నదల్లా లేచి నిలబడి.

"మిమ్మల్ని అడిగినవే" చిన్నగా నవ్వుతూ చెప్పాడు రాంబాబు.

"వచ్చిన పని ఐనట్టేగ" అడిగింది సూర్యకుమారి.

"ఆఁ ఐనట్టే. మీరూ స్టేషన్ కు వస్తారా ?"

"ఈ టైములో రైలు వుందా ?"

"వుందాలి".

"ఐతే పదండి."

ఇద్దరూ ముందుకు కదిలారు.

ఆఫీసుకు బయట వేపచెట్టు కింద ఒక బ్బాయి వేరుశనక్కాయలు అమ్ముతున్నాడు. వాడి దగ్గర ఆగి ఓ ఇరవై పైసల కాయలు రెండు పొట్లాలుగా కట్టించాడు రాంబాబు.

సూర్యకుమారి డబ్బు లివ్వబోయింది. రాంబాబు తనే ముందు ఇచ్చాడు.

శనక్కాయలు తింటూ కబుర్లు చెప్పు కుంటూ మెల్లిగా స్టేషన్ దగ్గిరకు వచ్చారు.

స్టేషన్‌లో రిక్కు వ మ ం ది లేరు. పోర్టర్లు అక్కడా అక్కడా నిలబడి మాట్లాడు కుంటున్నారు.

రైలు ఎప్పుడు వస్తుందోనని టికెట్టు కలెక్టరుని అడిగాడు రాంబాబు.

ఓ పది నిమిషాల్లో వస్తుందని చెప్పాడాయన.

"రండి... కాంటీన్‌కు వెళ్ళి కాఫీ తాగి వద్దాం" అన్నది సూర్యకుమారి.

"నాకు అలవాటు లేదండీ" మొహమాట పడ్డాడు రాంబాబు.

"ఫర్వాలేదు — రండి" అంటూ బలవంతం చేసింది సూర్యకుమారి.

కాంటీన్‌కు వెళ్ళారు.

టిఫిన్ తెప్పించింది సూర్యకుమారి. తింటున్నప్పుడు తన చిన్ననాటి విషయాలు చెప్పింది.

కాఫీ తాగారు.

సూర్యకుమారి హాండ్‌బాగ్‌లో నించి డబ్బులు తియ్యబోతుండగా రాంబాబు గబుక్కున బిల్లు డబ్బులు ఇచ్చేశాడు.

"మీ వరస నాకేం నచ్చలేదు. అసలు మీరెందుకు బిల్లు ఇచ్చారు ? ఇన్వయిట్ చేసింది మీరా ? నేనా ?" అని అడిగింది సూర్యకుమారి.

నవ్వాడు రాంబాబు.


యాకాన్



పేలు, చుండ్రు నివారిణి.

అన్నిషాపులలో దొరకును

మ్యూస్ ఫార్మా. విజయవాడ 2.

దేహపుష్టికి ఆరోగ్యానికి

పండిత డి గోపాలాచార్యులవారి

జీవామృతం

1898 నుండి ప్రసిద్ధి గాంచినది

ఆయుర్వేదాశ్రమం

(ప్రైవేట) లిమిటెడ్

మదరాసు-17

శుభవార్త

నాడీప్రవీణ, దీర్ఘరోగ నిపుణులు

డా. ఎస్. ఎస్. రావు, M.B.H., R.M.P.

గారిని సంప్రదించండి :



రావూస్ ప్రొడక్ట్సు & క్లినిక్,

చింతలబస్తి, 6-2-961, ఖైరతాబాదు,

హైదరాబాదు-500004 (ప్రీమియర్ కేఫ్ సందులో)

శరీరబలహీనత, పూర్తిగా పెరుగుటగాని, చిన్నప్పటినుండి సన్నగానుండి ఏమందువలనలావుకాకపోవుట అంగములు వుండవలసిన సైజులో వుండకపోవుట, నరములబలహీనత, మానసిక వ్యాధులు, ఫిట్సు, ఉబ్బసం, గుండెదడ, రక్తప్రసరణ ఎక్కువగావడం లేక తక్కువగావడం, సర్వవిధములగు దగ్గులు, ఉబ్బసం, పొట్ట కడుపు ఎత్తుగా పెరగడం, జలోదరం, కడుపునొప్పి గ్యాస్ట్రిక్ ట్రబుల్స్ లివర్ జబ్బులు, కడుపులో గాలి చేరుట స్త్రీల ముట్టు కుట్టునొప్పి, కుసుమవ్యాధి [ఏ రంగైనాసరే] మూత్ర వ్యాధులు మూలశంకు సుఖవ్యాధులు, స్త్రీలకు గాని పురుషులకుగాని ఒకరిపై ఒకరికి విముఖత, పిల్లలు లేక పోవుట, వీపునొప్పి. నడుమునొప్పి. కీళ్ళ వ్యాధులు, వాపు, నీరుచేరుట, చర్మవ్యాధులు, పుండ్లు, ఎక్కడైనాచర్మము దళసరి ఎక్కుట, బోదవాపు, జ్వరం, పక్షవాతం, మొదలైన వ్యాధులు దీర్ఘ వ్యాధులుగా పరిణమించినపుడు మాత్రమే. మేము చికిత్స చేయుదురు. తరుణ వ్యాధులు వీరు తీసుకోరు.

సంప్రదించు కాలం : ఉ. 7 గం. నుండి సా. 5 గం. వరకు.

పరీక్ష ఫీజు రు. 12/-. చికిత్సకు అదనం.

అక్టోబరు నెల క్యాంపులు : 4వ తేది : విజయవాడ : మోడరన్‌కేఫ్, గాంధీనగర్ — 5వ తేది:—గుంటూరు : ఉడిపి శ్రీకృష్ణభవన్, స్టేషన్‌రోడ్ — 6వ తేది : ఒంగోలు : హోటల్ అభిలాష్— 7, 8, తేదీలు : నెల్లూరు : రఘువిహార్— 9,10 తేదీలు : మద్రాసు : కోమలవిలాస్, 5 ప్రాన్సిస్ జోసెప్ స్ట్రీటు, [జి. టి] — 11,12 తేదీలు: బెంగుళూరు : మైసూర్ కేఫ్, కెంపెగౌడ రోడ్ —13వ తేది : గుంటకల్ : శ్రీ లాడ్జి — 14వ తేది : బళ్ళారి : మీనాక్షిభవన్, బస్సు స్టాండు దగ్గర— 15వ తేది : కడప : ద్వారకలాడ్జి— 16వ తేది : తిరుపతి : భీమాస్‌అనెక్స్‌లాడ్జి — 17వ తేది: చిత్తూరు : హరిబాబులాడ్జి— 18వతేది : మదనపల్లి : బృందావన్‌లాడ్జి— 19వ తేది : కదిరి : నాజ్ లాడ్జి 20వ తేది : అనంతపూర్ : హోటల్ సప్తగిరి— 21వతేది : కర్నూలు : న్యూఉడిపి హోటల్— 22వ తేది: మహబూబ్‌నగర్ : గణేష్ భవన్—23వ తేది నుండి హైద్రాబాద్.

SWASTIK

అంతలో రైలుకి గంట కొట్టారు.

రాంబాబు బుక్కింగ్ కౌంటర్ దగ్గరకు వెళ్ళాడు. రెండు టిక్కెట్లు తీసుకున్నాడు.


సూర్యకుమారి డబ్బులు పుచ్చుకుని తనూ టిక్కెట్టు కొనబోయింది.

"రెండు తీసుకున్నాను సూర్యకుమారి గారూ" అన్నాడు రాంబాబు.

"మీ ఉద్దేశ్యం ఏమిటి? నేను డబ్బులు లేకుండా వచ్చాననా?" కొంచెం సీరియస్‌గా అడిగింది సూర్యకుమారి.

"ఏమనుకోకండి .. ఇంతలో ఏం మునిగి పోయింది? రూపాయిపావలా టిక్కెట్టేగా" అన్నాడతను చాలా తేలికగా.

రైలు వచ్చింది. ఎక్కారు. పలచ పలచగా వుంది ఆ కంపార్టుమెంటు ఫ్యాను





తిరగడం లేదు వుక్కగా వుంది. ఏవో కబుర్లు చెబుతోంది సూర్యకుమారి.

రైలు ఎంత సేపటికీ కదిలేట్టుగా కనిపించలేదు.

కంపార్టుమెంటులోనించి బయటకు వచ్చాడు. స్టేషన్ మాస్టరు దగ్గరకు వెళ్లి రైలు ఎప్పుడు కదులుతుందోనని అడిగాడు. పది నిమిషాలు లేటు వుందని చెప్పాడాయన.

సూర్యకుమారి దగ్గరకు వచ్చి తన చేతిలోవున్న సర్టిఫికెట్ల ఫైలును ఆ అమ్మాయికి ఇచ్చి 'ఇంకో పది నిమిషాలు లేటు వుందిట అలా ప్లాట్ ఫాం చివరి వరకూ ఓ రౌండ్ కొట్టివస్తాను'' అని వెళ్ళాడు రాంబాబు.


అపూర్వమైనది లిరిల్. పచ్చని తరంగరేఖలు. నిమ్మకాయల్లోని తాజాదనపు ఉత్సాహంతో. చురుకైన, పులకరింపజేసే లిరిల్ మిమ్మల్ని నవనారిగా రూపొందిస్తుంది.

లిరిల్
తాజాదనపు సబ్బు నిమ్మకాయల తాజాదనపు ఉత్సాహంతో

హిందూస్థాన్ లివర్ వారి విశిష్ట ఉత్పత్తి

లింటాస్.LR.27.203 TL

కిటికీలోనించి దూరంగా కనిపిస్తున్న కొండలకేసి చూస్తూ కూర్చుంది సూర్యకుమారి.

పది నిమిషాలు అవలీలగా గడిచిపోయాయి.

రైలు కూత వేసింది.

రాంబాబు గబగబా వచ్చి రైలు ఎక్కాడు.

కదిలింది రైలు... ఈసారి రాంబాబు కబుర్లలోకి దిగాడు... తనకు ఆడపిల్లలంటే ఎంత భయం వున్నదీ, తనని క్లాసులో కొంతమంది అమ్మాయిలు ఎలా మారు పేర్లు పెట్టి ఏడిపించినదీ చెబుతున్నాడు. సూర్యకుమారి నవ్వుతూ వింటోంది.

సూర్యకుమారి దిగవలసిన స్టేషన్ దగ్గరకు వచ్చింది. తన అడ్రసు రాసి రాంబాబుకు ఇస్తూ "ఎప్పుడైనా మావూరు రండి. ఈ లోపల ఉత్తరాలు రాస్తూ వుండండి" అని చెప్పింది. తల వూపాడు రాంబాబు.

స్టేషన్లో ఆగింది రైలు. సూర్యకుమారి దిగిపోయింది.

రాంబాబుకు అదోలా అనిపించింది. ఆ తర్వాత ఓ గంటకు రాంబాబు దిగవలసిన స్టేషన్ కూడా వచ్చింది.

స్టేషన్ బయటకు వచ్చాడు. అతనికి బాగా దాహంగా వుంది సోడా తాగుదామని జేబులు వెతుక్కున్నాడు. పది పైసలు కూడా చేతికి తగల్లేదు.


అతనికి ఎంతో బాధ కలిగింది ఇంటర్వ్యూకు వస్తూ తన స్నేహితుడి దగ్గర పన్నెండు రూపాయలు అప్పు తీసుకు వచ్చాడు. సూర్యకుమారి కలియడం వల్ల పైసా కూడా మిగలకుండా పోయింది. మగవాడై వుండి ఆడపిల్ల చేత డబ్బులు ఖర్చు పెట్టించడం వుండదని తను అనవసరంగా డబ్బు ఖర్చుపెట్టానే అని చాలా బాధపడి ఇంటిదారి పట్టాడు రాంబాబు.

* * *

మరో పదిరోజుల తర్వాత రాంబాబుకు ఓ బ్యాంకు ఉద్యోగానికి ఇంటర్వ్యూ వచ్చింది

మళ్ళీ ఓ ఫ్రెండ్ దగ్గర ఓ పదిహేను రూపాయలు అప్పు చేసి ఇంటర్వ్యూకి బయల్దేరాడు.

బయల్దేరబోయే ముందు తన సర్టిఫికెట్లన్నీ వున్నాయో, లేవో చూసుకోవడం రాంబాబుకు అలవాటు. అలాగే ఆరోజు కూడా ఫైలు తెరిచి చూస్తున్నాడు. ఆ సర్టిఫికెట్ల మధ్యన రాంబాబుకు ఓ ఐదు రూపాయల నోటు కనిపించింది. "థాంక్యూ సూర్యకుమారీ" అనుకున్నాడు గట్టిగా. ●




ఎమెస్కో ప్రచురణ కర్తలు
యం. శేషాచలం అండ్ కం
మచిలీపట్నం, మద్రాసు-1
సికిందరాబాదు-3
MSCO
వారి యాజమాన్యంలో
(అశేషాంధ్ర) పాఠకలోకాన్ని
ఉర్రూతలూగిస్తున్న
(ఆంధ్రుల అభిమాన రచయిత్రి)
శ్రీమతి యద్దనపూడి
సులోచనారాణి
రచనలు
సెక్రటరీ
విజేత
ఆరాధన
జీవన తరంగాలు
మీనా
ఆశల శిఖరాలు
ఈ తరం కథ
బంగారు కలలు
బందీ
బహుమతి
జ్యోతి
సంయుక్త
నేను రచయిత్రిని కాను
ఆంధ్ర యువకుడా దారి ఇటు
దసరాకి
విడుదలకానున్నాయి
వివరాలకు:
ఆంధ్రప్రదేశ్
బుక్ డిస్ట్రిబ్యూటర్స్
రాష్ట్రపతి రోడ్
సికిందరాబాదు
500 003